


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 17 సెప్టెంబర్ 2025

పేజీలు 8





# రైల్వేకోడూరు దశ తిరిగేదెప్పుడు?

**బడా నేతలు ఉన్న రాతలు మారవా?**

-పంచాయతీ హెూదాతోనే సరిపెట్టుకోవాలా?

-అభివృద్ధి చేసామంటూ ప్రగల్బాలు

-రైతులకు కూడా భరోసా ఇవ్వలేని రాజకీయాలు,,


-జగన్, పవన్‌కు రైల్వేకోడూరు అంటే ప్రత్యేక అభిమానం,,

-అభిమానాన్ని అభివృద్ధి రూపంలో చూపరు ఎందుకు?

-రాజకీయాలు కావాలి ప్రజల సమస్యలు పట్టవా,,

నియోజకవర్గ కేంద్రమైన మండల కేంద్రం స్థాయిలోనే నిలిచిపోయిన రైల్వే కోడూరు ను చూస్తే చాలామంది ఆశ్చర్యపోక తప్పదు. ఎందుకంటే జగన్ కుటుంబానికి అత్యంత నమ్మకమైన నియోజకవర్గం అని, ఇక్కడ చాలాకాలం వైయస్ కుటుంబం లోని వారికి అత్యంత దగ్గర వ్యక్తులు ఉన్నారని, అలాగే బలిజ సామాజిక వర్గం అధికంగా ఉండడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గంతో పాటు రైల్వే కోడూరుకు అంతే ప్రాధాన్య తీస్తున్నారు. ఎందుకు ఉదాహరణ జనసేన పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ను ఎంచుకోవడం మరి ఇలాంటి ప్రతిష్టాత్మక నియోజకవర్గం అభివృద్ధి చెందిందా అంటే ఇక్కడ ప్రజలు నవ్వి ఊరుకుంటారు. అభివృద్ధి గురించి మాట్లాడితే నవ్వులు పాలు అయినట్లే,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పులివెందుల తర్వాత వైఎస్ కుటుంబానికి అత్యంత దగ్గరైన నియోజకవర్గ రైల్వే కోడూరు. అలాగే పిఠాపురం తర్వాత పవన్ కళ్యాణ్‌కు అత్యంత ఇష్టమైన నియోజకవర్గం రైల్వేకోడూరు. బడా నాయకులకు రైల్వే కోడూరు నియోజకవర్గం అంట ఇష్టమేకానీ అభివృద్ధి చేయడం మాత్రం చాలా కష్టం అనిపించేలా ఈ నియోజకవర్గాన్ని చూస్తే అర్థమ వుతుంది. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రమైన రైల్వేకోడూరులో నేటికీ పంచాయతీ స్థాయి పరిపాలన కొనసాగుతుండడం, అస్తవ్యస్తంగా ట్రాఫిక్ ఉండడం, ఇక్కడి రైతులు మద్దతు ధర లేకుండా ఇబ్బందులు పడటం, ఇక్కడి ప్రజలు ఉద్యోగ అవకాశాలు లేక గల్ఫ్ బాట పడటం, మరి కొందరైతే రైల్వేకోడూరులోనే నివాసం ఉండకుండా పక్కనే ఉన్న తిరుపతికి వలస వెళ్లిపోవడం ఇలా ఒకటేమిటి పొద్దున్నే కూలీల గోల, రాత్రులు లారీల గోల అన్నట్లు తయారయింది రైల్వే కోడూరు నియోజకవర్గ పరిస్థితి.



ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ రైల్వే కోడూరు తలరాతకాని, ప్రజల జీవన విధానం కానీ ఏమాత్రం మారడం లేదు. మాటకు అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం తప్ప కనీసం దోమల నుంచి కూడా ప్రజలను తప్పించే అంత అభివృద్ధి కూడా ఇక్కడ జరగడంలేదని, కాంగ్రెస్ హయాం నుంచి టిడిపి హయాం వరకు మధ్యలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా నేటికీ అభివృద్ధి రైల్వే కోడూరులో జరుగుతూనే ఉంది అని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఒక నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ స్థాయి అభివృద్ధి రైల్వే కోడూరులో ఎక్కడా కనిపించదు. దీనికి తోడు రైల్వే కోడూరు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం కావడం, వారు పార్టీ అధినేతలపై మిగతా 2లో

జిల్లాల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి

# కలెక్టర్ల పాత్ర కీలకం

-చిరుధాన్యాలు, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలి

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

-జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతాం 2లో

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




# మూడు పక్కలా చెరువు కబ్జా

- తాళ్లపాక చెరువులో యూనివర్సిటీ ఆక్రమణలు

- 50 ఎకరాలకు పైగా హస్తగతం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును చెరపట్టింది. 1085 సర్వే నెంబరులో ఉన్న చెరువు మధ్య భాగాన్ని అన్నమాచార్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆస్తిగా మార్చేసి కాలేజీ భవనాలు కట్టి వాటికి తూర్పు, ఉత్తర, దక్షిణ దిశల్లో ఉన్న చెరువును, చెరువు తొట్టెలను, చెరువు పోరంబోకులను కబ్జా చేసేసి చెరువు స్వరూప స్వభావాలను దారుణంగా దెబ్బ తీశారు. తూర్పున ఉన్న 1079 సర్వే నెంబర్లోని 5 ఎకరాలు దాకా చెరువు కబ్జా చేసి భవనాలతోపాటు ప్రహరీ కట్టేశారు. చెరువు నీళ్లు ప్రహరీని తగలకుండా ఉండేందుకు, దక్షిణానికి ఎగబడి రాకుండా ఉండేందుకు వెలుపల ఉన్న చెరువులో గుట్టలు గుట్టలు మట్టి పోశారు. ఫలితంగా దక్షిణాన ఉన్న 1082, 1080, 1076 సర్వే నెంబర్లలో ఉన్న 20 ఎకరాలకు పైగా చెరువు విస్తీర్ణం బంజరు భూమిగా తయారైంది. దీంతో అక్కడ విద్యుత్ సబ్ స్టేషన్, కాలేజీకి ఫోర్ లేన్ సిమెంట్ రోడ్డు, హాస్టల్ భవనాలు సులువుగా వెలిశాయి. ఉత్తరాన చెరువును ఆనుకుని ఉన్న 1091 సర్వే నెంబరుతోపాటు మరో నాలుగైదు మిగతా 2లో



# జిల్లాల సమగ్ర అభివృద్ధి, సంక్షేమానికి కలెక్టర్ల పాత్ర కీలకం

**రాయచోటి,మేజర్ న్యూస్:** జిల్లాల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమానికి కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని, అన్నమయ్య జిల్లాలో చిరుధాన్యాలు మరియు ఉద్యాన పంటల పై దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 15 మరియు 16 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన అమరావతిలో జరిగిన నాలుగవ కలెక్టర్ల సదస్సుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాలు మరియు ప్రత్యేకంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పలు సూచనలు చేశారు. అన్నమయ్య జిల్లాలో టమాట బొప్పాయి మామిడి వంటి ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలో చిన్నతరహా నీటిపారుదల ట్యాంకులు ఎక్కువగా ఉన్నాయని వీటి పునరుద్ధరణకు చర్యలు తీసుకొని రైతులకు నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలో రాగులు సజ్జలు వంటి చిరుధాన్యాల కఫేలను ఏర్పాటు చేసి చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలని దీని కోసం సర్ఫ్, మెప్మా లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించే కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా మెరుగుపరచుకోవచ్చని సూచించారు. పేదలందరికీ ఇళ్ల పథకంపై మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతంలో 02 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 03 సెంట్ల ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కేవైసీ పూర్తికాని వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు పథకంలో ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ శాఖ వారిని ఉద్దేశించి పేర్కొన్నారు. రజక వర్గంపై మాట్లాడుతూ దోబీ ఘాట్లను ఆధునికరించి సోలార్ పవర్ తో పనిచేసే ఐరన్ బాక్సులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘిక సంక్షేమం పై మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వీరిలో ఎక్కువమంది ఐఐటీలకు సెలెక్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు సంక్షేమ హాస్టళ్లను సందర్శించి ఆయా హాస్టళ్లలో వసతులు సరిగా ఉన్నాయా లేదా చూసి అవసరమైన వసతులు కల్పించాలని డబ్బు అవసరం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని సూచించారు. గ్రామాలలో భూగర్భ జలాల పెరుగుదలకు ప్రణాళికను రూపొందించుకొని తగిన చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక గ్రూపులపై మాట్లాడుతూ ఎంతోమంది మహిళలు వడ్డీ లేని రుణాలు కోరుకుంటున్నారని రుణాలు వారికి అందిస్తే ప్రాథమిక రంగమైన వ్యవసాయం పశు సంవర్ధకం వంటి శాఖలు అభివృద్ధి చెందుతాయని ఈ దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.జాబ్ మేళాల ద్వారా ఎక్కువమంది యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో పెట్టుబడులు వస్తే ఆయా జిల్లాల యువతకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునిసిపల్ శాఖపై సమీక్షిస్తూ పట్టణ ప్రాంతాలలో వ్యర్థ పదార్థాల మేనేజ్మెంట్ మరియు ప్రాసెసింగ్‌పై చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ అభివృద్ధిలో భాగంగా పల్లె పండుగ 2.0 లో నిధులు 15వ ఫైనాన్స్ కమిషన్ నాబార్డ్ ల ద్వారా జిల్లాలకు అందుతాయని, ఈ నిధులను ఉపయోగించుకొని గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలకు అనుసంధానించేలా చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా ఆటపాటలు వంటి ఇతర అంశాలపై దృష్టి సారించి పిల్లలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల చర్యలు చేపట్టాలన్నారు. పరాక్ టెస్ట్ 2024 ను దృష్టిలో పెట్టుకొని విద్యాశాఖ అభివృద్ధి పై చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు భవిష్యత్తులో వచ్చే వ్యాధులను ముందే గుర్తించేలా 360 డిగ్రీల కోణంలో ప్రజలందరికీ వైద్య చకప్పులను నిర్వహించాలన్నారు. కుప్పం లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన సంజీవిని మరియు ఎన్ఐడిఎన్ ప్రాజెక్టులను పరిశీలించి జిల్లా కలెక్టర్లు అందరు తమ జిల్లాలలో అమలు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణానికి అవసరమయ్యే భూమి వైద్య ఆరోగ్య శాఖకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.రెవెన్యూ శాఖపై సమీక్షిస్తూ ప్రజల అభిప్రాయ సేకరణలో రెవెన్యూ శాఖ మెరుగుపరచుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయన్నారు. రీ సర్వే ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కృత్రిమ మేధస్సును పరిపాలన ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న చాట్ బాట్ కు విలైనన్ని ఎక్కువ డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సులో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్య మంత్రివర్యుల సూచనల మేరకు అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

# మూడు పక్కలా చెరువు కబ్జా

**(మొదటి పేజీ తరువాయి)**సర్వే నెంబర్లలోనూ పదీపదిహేను ఎకరాలకు పైగా కబ్జా చేసేశారు.

### తూర్పున తేల్చారు

ఇప్పటి రికార్డుల ప్రకారం కాలేజీకి తూర్పున ఉన్న 1079 సర్వే నెంబర్లో నాలుగైదు ఎకరాలు కబ్జా చేసినట్లు అధికారులు తేల్చినట్టు సమాచారం. కానీ చర్యలు తీసుకోలేదు. దానికి కారణం వందలాది మంది పిల్లలు ఉన్నారని, కబ్జాలను తొలగించలేమని పోయిన కలెక్టర్ అన్నట్లు సమాచారం. 50 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 5 ఎకరాల చెరువు కబ్జాలు తొలగిస్తే పిల్లలేమైనా గూడు లేని పక్షులైపోతారా అనేది అర్థం కాని విషయం.

### దక్షిణాన ధృవీకరించారు

ఇప్పటి రికార్డుల ప్రకారం 1082, 1080 సర్వే నెంబర్లలో చెరువును చీల్చుతూ సర్వాంగ సుందరంగా వేసిన నాలుగు లేన్ల సిమెంట్ రోడ్డును కబ్జాగా ధృవీకరించారు. యూనివర్శిటీ యాజమాన్యానికి నోటీసు కూడా ఇచ్చారు. వాళ్లిచ్చిన సమాధానంతో సంతృప్తి చెందకుండా రోడ్డు తొలగింపునకు ఆదేశాలు కూడా ఇచ్చేశారు. దీనిపై హైకోర్టుకెళ్లిన యూనివర్సిటీ యాజమాన్యం అక్కడ తప్పుడు వివరాలు సమర్పించి నాలుగు వారాలు స్టే తెచ్చుకుంది. అనంతరం విచారణలో మొత్తం చెరువు కబ్జా అంతా బయటకు వచ్చేస్తుందని భయపడి కేసును ఉపసంహరించుకుంది. ఈ మధ్యలో రెవెన్యూ అధికారులకు, వాళ్లకూ "సఖ్యత" కుదిరింది. స్టే ఉందని చెప్పి రోడ్డు తొలగించలేదు. కేసు ఉపసంహరించుకున్న విషయంపై వార్తలు రావడంతో కంగారుపడ్డారు. అప్పటికప్పుడు ఎప్పుడో బోయినపల్లి వాళ్లు చేసిన ఒక ఫిర్యాదును బయటకు తీసి వాళ్ల స్మశాన అవసరాల కోసం రోడ్డును అలాగే ఉంచుతున్నట్లు చెప్పుకొచ్చారు. చెరువులో అనధికారిక స్మశానానికి నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు అవసరమా అనేది ప్రశ్న.

### చెరువు ముఖ్యమా... కాలేజి ముఖ్యమా?

సుప్రీంకోర్టు జలవనరుల సంరక్షణకు అమితమైన ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నా రెవెన్యూ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. కబ్జాదారులతో కుమ్మక్కై ఏదోక సాకు చూపించి వాళ్ల కొమ్ము కాస్తున్నారు. కాలేజీలు, హాస్టళ్లు, రోడ్లు ఒకచోట కాకపోతే ఇంకోచోట పెట్టుకోవచ్చు. కానీ చెరువును మరోచోటికి మార్చలేము. ఈ కనీస జ్ఞానం కూడా ప్రజలకు ఉండదని రెవెన్యూ అధికారుల అభిప్రాయమని, అందుకే వాళ్లు కాకమ్మ కతలు చెబుతున్నారని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

### కలెక్టర్ మార్పుతో కథ మారేనా?

అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యానికి మద్దతుగా కొందరు అధికారులు పని చేశారు అనే నేపథ్యంలో జిల్లాకు వచ్చిన ప్రస్తుత కలెక్టర్ ఆ వైఖరిని అవలంభించరని విమర్శకులు చెబుతున్నారు. పైగా ఆయన ప్రధానమంత్రితో అవార్డు అందుకున్నారని, సీఎం సూచనల మేరకు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటించారని గుర్తు చేస్తున్నారు. ఏ ముఖ్యమంత్రి ఉన్నా అన్నమాచార్యుల వారసత్వ సంపదగా వస్తున్న ప్రాచీన చెరువును నాశనం చేయడాన్ని సమర్థించడని అభిప్రాయపడుతున్నారు. అందువల్ల చెరువులో ఉన్న రోడ్డును తొలగించడానికి కలెక్టర్ చర్యలు తీసుకుంటారని, గుర్తించిన కబ్జాలను తొలగిస్తారని పర్యావరణ ప్రేమికులు ఆశిస్తున్నారు.

# రైల్వే కోడూరు దశ తిరిగేదెప్పుడు!

**(మొదటి పేజీ తరువాయి)**గట్టిగా ఒత్తిడి తెచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇక్కడికి రావాల్సిన చాలా నిధులు వేరే దారిలో తరలిపోతున్నాయనీ, అందుకే నేటికీ ఏటి ఒడ్డున ఉన్న రైల్వే కోడూరు గతి ఏటికి ఎదురు ఈదుతున్న చందంగా తయారైందని ప్రజలు చలోక్తులు విసురుతున్నారు. రైల్వే కోడూరు అభివృద్ధి కాకపోయినా ఇక్కడ నాయకులు మాత్రం ఈ నియోజకవర్గం ను అడ్డుగా పెట్టుకొని బాగానే ఆర్థిక అభివృద్ధి చెందారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. పేరుకు రైల్వే కోడూరు అయిన నిన్న మొన్నటి వరకు కనీసం రైలు నిలిపే పరిస్థితి కూడా లేకపోవడం చూస్తుంటే మరి నాయకులు రైల్వే కోడూరు కేవలం రాజకీయ అవసరాల కోసం తప్ప ఇక్కడి ప్రజల కోసం మాత్రం పనిచేయడం లేదని స్పష్టంగా అర్థం అవుతుంది.

### రైతుల పరిస్థితి అధోగతి

రైల్వే కోడూరు నియోజకవర్గ ఉద్యానవన పంటలకు పెట్టింది పేరు. ఇక్కడే హార్టికల్చర్ కాలేజ్ కూడా ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ రైతులు ఒక్క ఏడాది అయినా సంతోషంగా ఉన్నారు అంటే కన్నీరు పెట్టుకోవడం తప్ప మరో మాట రైతు నోట రాదు. మరి పాలకులు ఏమి చేస్తున్నారు అంటే అదేదో సామెత అన్నట్లు అన్నీ చేస్తే వాళ్లు మనల్ని గుర్తుంచుకోరు అనేలా ఇక్కడ వ్యవహారం ఉంది. రైతులకు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తే రాష్ట్రంలోనే అత్యధిక ఉద్యానవన పంటల ఉత్పత్తి నిలయంగా రైల్వే కోడూరు నిలిచేది. అయితే రైల్వే కోడూరు రైతుల కంటే పార్టీ నాయకుల సూచనలకే పెద్ద పీట వేసే ప్రతినిధులు అధికమవడంతో ప్రతి ఏడాది రైతు పంట పండించేందుకు ఎంత కష్టపడాలో ఆ పంటను మద్దతు ధరకు అమ్ముకునేందుకు కూడా అంతే కష్టపడుతున్నారు. మరి ఇంత భారీ ఎత్తున ఉద్యానవన పంటలకు నిలయమైన ఇక్కడ ఇప్పటివరకు కోల్డ్ స్టోరేజీలు గాని, రైతులకు సంబంధించి మంచి పరిశ్రమలు కానీ లేవు అంటే మరి ఇది నాయకుల చేతగాని తనమా లేక స్వార్థము అర్థం కావడం లేదు కానీ రైల్వే కోడూరు నియోజవర్గంలో ప్రజలతో పాటు రైతులు కూడా ఎటువంటి పురోగతి లేకుండా నాయకులు చెప్పే అభివృద్ధి సొల్లు మాటలు వింటూ అభివృద్ధి అవుతుంది ఏమో అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# బొప్పా రైతులకు మద్దతిచ్చినందుకు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్‌పై బైండోవర్ కేసులా ? ఇది న్యాయమా ?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో ఒకటిన్నర నెలల నుండి, బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇతర రాష్ట్రాల సేట్లు స్థానిక దళారులు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తున్నందుకు, వారి చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించి అండగా నిలబడినందుకు ఎటువంటి నోటీసు లేకుండా కోడూరు పోలీసులు ఎమ్మార్వో తో మాట్లాడాలని చెప్పి బైండ్ ఓవర్ కేసులు పెట్టారని చంద్రశేఖర్ తెలిపారు. రైతులను మోసం చేస్తున్న దళారుల పైన కేసులు పెట్టకుండా దళారుల మోసాలను రైతులకు అండగా నిలబడే నందుకు బైండోవర్ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎటువంటి తప్పు చేయకుండానే నన్ను బెదిరించడానికి ఈ నోటీసులిచ్చి ఎమ్మార్వో దగ్గర సరెండర్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దళారులుపై కలెక్టర్ కి ఫిర్యాదు మేరకే బైండోవర్ కేసులు పెట్టారని భావిస్తున్నట్లు తెలిపారు. కేసుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని రైతులను మోసం చేయలేరని వాళ్లు మోసాలని వాళ్ళ దోపిడీని బయట పెట్టినందుకు ఈ కక్ష సాధింపులు అన్నారు. అసంఘటితంగా ఉన్న రైతులను ఐక్యం చేసి సంఘాల కమిటీలు పెట్టి,రైతుల పోరాట ఫలితమే ఐదు రూపాయల నుంచి 8 రూపాయలకు ధర పెంచుకోగలిగారనితెలిపారు. టన్నుకి మూడు వేల రూపాయలు పెంచుకోగలిగామంటే, రైతుల పోరాట ఫలితమే అన్నారు. టన్నుకి వుంది కేజీల సూటు, 50 కేజీలకు తగ్గించుకోగలిగామన్నారు. ఇన్ని రోజులుగా కలెక్టర్ చేసిన తొమ్మిది రూపాయల ధరణి కనీసం నిలకడగా పోరాట ఫలితంగా నిలబెట్టుకోగలిగామన్నారు. 26 నుంచి ధర తగ్గించినప్పుడే శాంతియుతంగా సమ్మె చేయాల్సి వచ్చింది అన్నారు. కలెక్టర్ కృషిని అభినందిస్తున్నామని, ఓ పక్క రైతులని ప్రశ్నించాలని చెబుతూనే దళారులు సేట్లు మోసాలని ప్రశ్నించే చంద్రశేఖర పై కేసులు పెట్టించడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల హక్కుల కోసం, రాజీ పడే సమస్య లేదని వారికి మద్దతు ధర కనీసం నిలకడగా 15 రూపాయలు గిట్టుబాటు ధర చేసేంతవరకు పోరాడుతామన్నారు.

ప్రభుత్వం కంట్రోల్ చేయాలంటే, 2019 వరకు ఉన్న లైసెన్స్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.దళారీ వ్యవస్థను అరికట్టాలన్న ఉచిత క్రాప్ ఇన్సూరెన్స్ నాణ్యమైన విత్తనాల కోసం ఎరువుల కోసం రైతు సమస్యలు కార్మికుల సమస్యలు కూలీల సమస్యలు పేద ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామన్నారు. ఇటువంటి తప్పుడు విధానాలని ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.




## జాతీయ ఐక్యతకు హిందీ భాష దిక్సూచి

**- విశ్వం సిబీఎస్సీ ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియా**

**కురబలకోట,మేజర్ న్యూస్ :** జాతీయ ఐక్యతకు హిందీ భాష దిక్సూచి లాంటిదని విశ్వం స్కూల్ (సీబీఎస్ఈ) ప్రిన్సిపాల్ రోజ్లిన్ ప్రియా పేర్కొన్నారు.అంగళ్లు సమీపంలోని విశ్వం స్కూల్ (సీబీఎస్ఈ) నందు హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ దేశ సాంస్కృతిక,ఐక్యతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.హిందీ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అయితే మన మాతృభాష తెలుగు అయినప్పటికీ జాతీయ భాష అయిన హిందీలో కూడా ప్రావీణ్యం సాధించాలన్నారు.హిందీ భాషను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నృత్యం,గానం,పద్యాలు,వ్యాసరచన పోటీలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్,అధ్యాపకులు,విద్యార్థులకు హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా టిడిపి కార్యకర్త సోహైల్ జన్మదిన వేడుకలు

**-దగ్గరుండి నిర్వహించిన చమర్తి జగన్ మోహన్ రాజు**

**-ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యుడే**




**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యులు లాంటివారని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్త సోహెల్ జన్మదిన వేడుకలను ఆయన ఘనంగా నిర్వహించారు. కార్యకర్త చేతుల మీదుగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ వారి అన్ని విషయాలలోనూ ఎవడుంటానని, జన్మదినం జరుపుకుంటున్న సోహెల్ భవిష్యత్తులో కార్యకర్త స్థాయి నుంచి మంచి నాయకుడిగా ఎదిగి,ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

## 12 సార్లు రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్న గంగిరెడ్డి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న చిన్నారికి రక్తం అవసరం కాగా చిన్నారి తల్లిదండ్రులు యంగ్ ఇండియా సేవా ఫౌండేషనుని సంప్రదించారు.దీంతో తిరుపతి చెందిన పోలీస్ సిబ్బంది గంగిరెడ్డి ఆ చిన్నారికి అవసరమైన రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉగాది రాజశేఖర్ మాట్లాడుతూ ఇప్పటిదాకా 12 సార్లు రక్తదానం చేయడం జరిగింది.పోలీస్ సిబ్బంది బందోబస్త్ మరియు ప్రజలకు నాయ్యం చేయటంలోనే కాదు పేదప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటారని నిరూపించారు.గంగిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

## షరతులు లేకుండా ఆటో డ్రైవర్ కు వాహన మిత్రను అమలు చేయాలి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జోవో నెంబర్ 21,31 రద్దు చేయాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా సమితి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించారు. ఎలాంటి షరతులు లేకుండా ఆటో నడిపే ప్రతి డ్రైవర్‌కు వాహన మిత్ర పథకం ద్వారా 25వేలు ఇవ్వాలని, ఈయస్ఐతో కూడిన సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గంగాధర్ సాంబశివ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అద్యక్ష, కార్యదర్శిలు నాగేశ్వరరావు,ముభారక్ లు డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి వాహన మిత్ర 15వేలు ఇస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు వాహన మిత్ర పథకం అన్నారు. ఇప్పుడేమో ఓనర్ కమ్ డ్రైవర్ కి అంటున్నారు. రాష్ట్రమంతా పెద్ద ఎత్తున జరుగుతున్న ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని చల్లార్చడం కోసం వాహన మిత్ర పథకం అమలు తేదీ ప్రకటించనున్నారు .ఆటో డ్రైవర్ల పిల్లలకు 50 శాతం సబ్సిడీతో విద్య ,పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు పది లక్షల చంద్రన్న బీమా ద్వారా సహజ మరణానికి ఐదు లక్షలు ప్రమాదం మరణానికి డ్రైవర్ కుటుంబానికి 10 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అధికంగా అపరాధ రుసుం పెంచుతూ తీసుకొచ్చిన జీవో నెంబర్ 21,31 రద్దు చేస్తామని చెప్పిన పాలకులు ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న నేటికీ అమలు కాలేదన్నారు.వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 50% తగ్గించాలని,సంక్షేమ బోర్డు నుండి 60 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్‌కు నెలకు 8 వేలు పెన్షన్ ఇవ్వాలని, మదనపల్లి, రాజంపేట పీలేరు ఆర్టీవో కార్యాలయాలలోనే ఎఫ్‌సి సేవలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఫైనాన్సర్ల ఆగడాలు అరకట్టి ప్రభుత్వమే వాహనాలకు ఐదు శాతం వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా నర్సింహులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప,కరీముల్లా మస్తాన్ రమణ, శివయ్య నాగరాజు చంద్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్

**- ఆర్.ఐ రెడ్డి మస్తాన్,శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు నాయక్**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో దోమల నివారణకు మున్సిపల్ కమిషనర్ జీ.వీ పల్లవి ఆధ్వర్యంలో మంగళవారం ఫాగింగ్,మలాథిన్ స్ప్రే చేయించారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయించారు.గత కొంతకాలంగా దోమల బెడద ఎక్కువ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని నగర పంచాయతీ కమిషనర్ జీ.వి పల్లవి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన కమిషనర్ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చర్యలను చేపట్టారు.పట్టణంలోని ప్రధాన రహదారులు,వీధులలో మున్సిపల్ సిబ్బంది ద్వారా దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఆర్.ఐ రెడ్డి మస్తాన్,శానిటరీ ఇన్స్పెక్టర్ బాబు నాయక్ తెలిపారు.ప్రజలు సైతం దోమల బారిన పడకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఐదో వార్డు ప్రజల దాహార్తిని తీర్చిన టిడిపి ఇంచార్జి కొప్పల హరినాథ్

**- ఎమ్మెల్యేకి, టిడిపి ఇంచార్జికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాలతో ఐదో వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కొప్పల హరినాథ్ ఆధ్వర్యంలో మదనపల్లి మున్సిపల్ పరిధిలోని ఐదోవార్డు శివాజీ నగర్ ప్రాంతంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి బోరును మరమ్మత్తు చేయించి,పైపులైను వేయించారు.దీంతో చీకలి గుట్ట,గౌతమి నగర్,శివాజీ నగర్ ప్రాంతాలలో ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.దాదాపు 30 వేల రూపాయలను ఖర్చు చేసి తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శ్రీరాములు,కుమార్ రెడ్డి, రాజకుమార్, అక్కులప్ప, కళ్యాణి, బూతు ఇన్చార్జ్ ఫిర్దాస్,బూత్ ఇంచార్జి రెడ్డెప్ప,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యం,వైద్యవిద్యను భారం చేయడం తగదు

**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కెబాషా**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ఏర్పాటు చేయడంలో ప్రజల్లో నెలకొన్న అపోహలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం,వైద్య విద్యను భారం చేయడం తగదని హితవు పలికారు.మెడికల్ కళాశాలల నిర్వహణను ప్రభుత్వం ఆర్థిక అంశాలతో ముడిపెట్టడం తగదన్నారు.రాష్ట్రంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిం మైనార్టీలకు బ్యాంకుల ద్వారా ఋణాలు కల్పించడంతో పాటు,స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అందుబాటులోకి వస్తే సామాన్య, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని,తద్వారా అత్యవసర వైద్యానికి సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం ఉండదని సూచించారు.అయితే పిపిపి పద్ధతిలో మెడికల్ కళాశాల ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందని ద్రాక్షలా మారుతుందనే ఆందోళన ప్రజల్లో పెద్దఎత్తున వ్యక్తం అవుతున్న పరిస్థితపైన ఉన్నతాధికారులు,ప్రభుత్వం స్పందించి స్పష్టతనివ్వాలని కోరారు.అలాగే ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి వారి సమగ్ర అభివృద్ధికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
17 సెప్టెంబర్ 2025

# హెచ్ఐవి గురించి చర్చిద్దాం...హెచ్ఐవిని నివారిద్దాం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్టలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఒంటిమిట్ట ప్రజలను ఉద్దేశించి హెచ్ఐవి గురించి వివరించారు.మన దేశం రాష్ట్రం హెచ్ఐవి నియంత్రణలో ఎంతో పురోగతి సాధించినప్పటికీ హెచ్ఐవి ఇంకా పూర్తిగా నిర్మూలించబడలేదు మరియు మధ్యలో ఉందని మనం గుర్తుంచుకోవాలి. మాదకద్ర వేల అలవాటు మరియు లైంగిక చర్యతో కండోమ్ వాడకపోవడం ఇందుకోసం మన భావితరాలు హెచ్ఐవి బారిన పడకుండా రక్షించుకోవాలంటే, మరొకసారి హెచ్ఐవి గురించి న జ్ఞానాన్ని తెలుసుకోవడానికి మరియు చర్చించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉంది. అంతేకాదు హెచ్ఐవి వ్యాప్తిని పూర్తిగా నిర్మించాలంటే వ్యాధి సోకిన వ్యక్తులకు వివక్ష లేని వాతావరణం కల్పించడం ద్వారా మరియు సమాన హక్కులు ఉంటాయని గుర్తించడం ద్వారా మాత్రమే వ్యాధి వ్యాప్తిని అరి కట్టడానికి తీసుకునే చర్యలు సఫలం అవుతాయని మనం గుర్తుంచుకోవాలి. ఇంధుకు మన భారత ప్రభుత్వం హెచ్ఐవి మరియు ఎయిడ్స్( నివారణ మరియు నియంత్రణ) చట్టం 2017 ద్వారా హెచ్ఐవి సోకిన వారికి కూడా సమాన హక్కులు కల్పిస్తుంది మరియు విద్య ఉద్యోగం ఉపాధి మరియు వైద్య అవసరాలలో విపక్ష నివారణ చర్యలతో పాటు ఉల్లంఘించిన వారికి శిక్షలు కూడా విధిస్తుంది. ఆగస్టు 12వ తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆధ్వర్యంలో రెండు నెలలపాటు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి అందులో యువతతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భావన రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమస్త వారు మరియు సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి. ఆశ వర్కర్లు. ఏఎన్ఎంలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




# ఎస్‌జిఎఫ్ అండర్ 19 క్రీడాకారుల ఎంపిక



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా ఎస్ సి ఎఫ్ అండర్ 19 రగ్బీ జిల్లా సెలక్షన్స్ మంగళవారం పులివెందుల గవర్నమెంట్ హై స్కూల్ నందు నిర్వహించడమైనది. అందులో బాల బాలికలు 100 మంది పాల్గొన్నారు. కడప జిల్లా బాలుర రబ్బి జట్టు మహమ్మద్ షాహిద్, అనిల్ కుమార్, సాయి మాధవ, రాఘవేంద్ర,శివ ధనుష్, రెడ్డి, అభినాష్, దినేష్,శివ సాయి, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ ,అభిషేక్,రోహిత్ కుమార్, మరియు స్టాండ్ బైగా మనోహర్, సేవా నాయక్,బద్రీనాథ్, ఆనంద రాజు ఎన్నికైనట్లు తెలిపారు. అదే విధంగా బాలికల విభాగంలో స్వరూప దేవి, నాగమణి, నిర్వంచిత,అమృత, గురు స్నే



హలత, స్వర్ణ జ్యోతి,పావని, హారిక, అనూష హేమశ్రీ సుష్మిత, ప్రేమిక, మరియు స్టాండ్ పైగా హేమలత, శ్రీజ,కావ్య, లక్ష్మీ లికిత ఎన్నికైనట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ , చంద్ర మోహన్ రాజు తెలియజేశారు. అలాగే బీచ్ వాలీబాల్ నందలూరు మండలం నాగిరెడ్డి పల్లిలో నిర్వహించడం జరిగింది.



# మా ఇళ్లకు నిధులు మంజూరు చేయండి కలెక్టర్ సారూ

### చిట్వేలి యానాది కాలనీ వాసుల మొర

**చిట్వేలి, మేజర్ న్యూస్ :** మా మొర ఆలకించి మమల్ని ఆదుకోండి కలెక్టర్ సారు అని చిట్వేలి మండలంలోని కొన్ని ప్రాంతాలలో ఇండ్లు ఆగిపోయి కట్టుకోలేని స్థితిలో 2016 నుండి పూర్తికాని నిర్మాణాలతో చితికి పోతున్న గిరిజనుల మొర పెట్టుకుంటున్నారు. చిట్వేలి మండల వ్యాప్తంగా 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అందించిన ఇండ్లకు ఇప్పటికీ పూర్తికాని గృహాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఎక్కువ శాతం యానాది కాలనీ వాసుల ఇండ్లు ఉండగా మిగిలినవి ఎస్ సి, బీసీ లా వారి ఇల్లు కూడా ఇలాగే ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన ఇండ్లకు ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన వాటికి ఊసే లేకుండా పోయిందని ఆవేదన చెందే గిరిజనులు ప్రస్తుతం కలెక్టర్ సారు ఆదుకోండి సారు అంటూ మొరపెట్టుకునే పరిస్థితి నెలకొంది. ఇలా ఆగిపోయిన నిర్మాణాలు సుమారు 300 పైచిలుకు మండల వ్యాప్తంగా ఉండవచ్చని సమాచారం. ఎక్కువ శాతం చాలీచాలని జీవితాలు సాగిస్తూ పూర్తికాని గృహాలలోనే వాటిని పూర్తి చేసుకోలేక కూలినాలీ చేసుకుని బ్రతికే వారి జీవనశైలి గృహ నిర్మాణం పై చూపలేక ప్రభుత్వం అందిస్తున్న రుణం పై ఆధారపడి జీవించే గిరిజనుల గాధ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అయినా



తీరుతుంది అన్న వారి ఆశ తీర్చేది ఒక కలెక్టర్ సారుతోనే సాధ్యమని గిరిజనుల నోట పలుకుతున్న మాట. అప్పటి టిడిపి ప్రభుత్వంలో కలెక్టర్ గిరిజన కాలనీలను పల్లెనిద్ర నిర్వహించి గిరిజనుల కాలనీలను బాగు చేసిన చరిత్ర అప్పటి కలెక్టర్ బాబురావు నాయుడు, దక్కిందని, ఇప్పటికీ గిరిజనులు ఆయన మాట అనుకుంటూ ఉన్నారు. ఇప్పటికైనా ఆగిపోయి ఉన్న నిర్మాణాలకు తిరిగి నిధులు మంజూరు చేయాలని చిట్వేలి మండలంలోని గిరిజనులు మిగిలిన అన్ని వర్గాలప్రజలు జిల్లా సర్వోన్నత అధికారిని వేడుకుంటున్నారు.

# బిసి గురుకుల కళాశాలలో గెస్ట్ ప్రాతిపదికన సివిక్స్ అధ్యాపక నియామకం కోసం దరఖాస్తుల స్వీకరణ



**నందలూరు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నందు గల మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల, నందలూరు నందు సివిక్స్ గెస్ట్ లెక్చరర్ ఖాళీగా ఉందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను ఎం.ఎ పొలిటికల్ సైన్స్ కానీ జనరల్ అడ్మినిస్ట్రేషన్ గాని ఉత్తీర్ణులై బి.ఎడ్ కలిగి ఉన్న మహిళా అభ్యర్థులు వారి సర్టిఫికెట్ మరియు రెస్యూం లతో 17 సెప్టెంబర్ నుండి 20 సెప్టెంబర్ లోగా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. డెమో ద్వారా ఎంపిక జరుగుతుందని. ఈ పోస్టు కేవలం గెస్ట్ ప్రాతిపదికన తీసుకుంటారని. ప్రిన్సిపాల్ నాగేశ్వరి అన్నారు. పూర్తి వివరాలకు కళాశాల నందు సంప్రదించగలరు.

# ప్రతి బిడ్డా గొప్ప స్థాయిలో ఉండేలా తల్లిదండ్రుల ప్రోత్సహించాలి

### కూటమి ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుంది – రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ప్రతి ఆడబిడ్డకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తల్లిదండ్రులు ఆడబిడ్డలకు ఉన్నత స్థాయికి ఎదిగేలా ముందుకునడిపించాలనిరాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఒంటిమిట్ట మండలం నర్వకాటపల్లి అరుంధతి వాడలో కుమారి సౌమ్య పుష్పాలంకరణ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆశీర్వాదాలు అందించాడు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలే కుటుంబాలకు శ్రీరామరక్ష అని, అలాంటి ఆడబిడ్డలను ఉన్నత స్థాయికి ఎదిగేలా ముందుకు నడిపించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని, ఆడబిడ్డల కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలు చేపడుతుందని తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డల పట్ల మరింత ప్రేమ చూపి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి. ఒంటిమిట్ట జడ్పిటిసి. ముద్దు కృష్ణారెడ్డి. క్లాస్ 1 ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ. ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు. నరవ కాటుపల్లి మాజీ ఉపసర్పంచ్ నాగరాజు మాజీ సర్పంచ్ భర్త వెంకటసుబ్బయ్య. నరవకాటిపల్లి తెలుగుదేశం సీనియర్ నాయకుడు రవిశంకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

### – బీజేపీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు వద్ద పేదలకు అన్నదానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బీజేపీ జాతీయ కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లి మార్కెట్ యార్డ్ ఎదుట బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమంనిర్వహించారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ సత్యకుమార్ మదనపల్లిలోనే రాజకీయ జీవితం ప్రారంభించి,ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించి ప్రజా నాయకుడిగా జాతీయ స్థాయికివెళ్లారనిస్పష్టం చేశారు.మదన పల్లెతో ఆయనకు మంచి అనుబంధం ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో చల్లపల్లి నరసింహారెడ్డి,విజయ భారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,బండి ఆనంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్, భువనేశ్వరిసత్య,కిరణ్ ,నాగరాజు, వెంకటేష్, పిల్లస్వామినాయక్,కోసూరిభవాని,పార్థ సారథి,మఠంకిరణ్‌కుమార్,గోకుల్, కొం డయ్య పెద్దఎత్తునబీజేపీకార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకలు




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని ప్రభుత్వ వైద్యశాల నందు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ జన్మదిన పురస్కరించుకొని కేకు కట్ చేసి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ మరియు పట్టు పోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా అంచలంచలాగా ఎదిగి బిజెపిలో జాతీయ కార్యదర్శిగా ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పనిచేస్తున్నారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నటు వంటి సత్య కుమార్ జన్మదిన సందర్భంగా రాజంపేటలో కేక్ కట్ చేసి రోగులందరికీ పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటడం జరిగిందిఈకార్యక్రమంలోహాస్పిటల్స్ సూపరిండెంట్ నాగేశ్వర రాజు డాక్టర్ అనిల్ సిబ్బంది జయప్రకాష్ నర్సులు డాక్టర్లు మరియు బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ బిజెపి మాజీ ఉపాధ్యక్షులు వై సురేష్ రాజుబిజెపిపట్టణ ఉపాధ్యక్షులు సునీత వర్మ పట్టణ కార్యదర్శులు నరేంద్ర రాజు పట్టణ అధ్యక్షులు వివి రమణ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రమణయ్య కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ బిజెపి మహిళా నాయకురాలు ప్రభావతి సుబ్రహ్మణ్యం నాయుడు పత్తిపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి సత్య కుమార్ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య,ఆరోగ్య, శాఖ మంత్రి సత్య కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం నాడు రాయచోటి ప్రభుత్వ,ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు మరియు సీనియర్ నాయకులు శివ గంగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ గజపతిరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రేపన శివప్రసాద్, అసెంబ్లీ కో కన్వీనర్ కే నిర్మల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, సుబ్బయ్య స్వామి, హాస్పిటల్స్ సూపరింటెంట్ డేవిడ్ సుకుమార్, సీనియర్ సివిల్ సర్జన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, భారతీయ, జనతా పార్టీ, సీనియర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టిడిపిలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు సుబ్రహ్మణ్యం రెడ్డి

– తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశంసలు – మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ఎన్నికైన వేళ ఘనన్మానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపిలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు ఆర్.సుబ్రహ్మణ్యం రెడ్డి అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ప్రశంసించారు.మదనపల్లె మార్కెట్ కమిటీ డైరెక్టరుగా ఆయనను నియమిస్తూ సోమవారం రాత్రి పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసిందింది.ఈ నేపథ్యంలో మంగళవారం సుబ్రమణ్యం రెడ్డిని తన నివాసంలో శాలువాతో సత్కరించి శ్రీరామ్ చినబాబు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నిస్వార్ధంగా సేవలు అందించే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.పార్టీ కోసం పనిచేస్తే ఎవరి సిఫారసు అవసరం లేదని అంతా అధిష్టానమే చూసుకుంటుందన్నారు.సుబ్రహ్మణ్యం రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి



విశేషమైన కృషి చేశారని,జిల్లా టిడిపి వికలాంగుల విభాగం అధ్యక్షుడిగా ఆయన సమర్ధవంతంగా పనిచేశారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి మదనపల్లె మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి అప్పగించడం శుభ పరిణామమన్నారు.ఆ భగ వంతుడుఆశీస్సులతోసుబ్రహ్మణ్యం రెడ్డి భవి ష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రభాకర్,కాశీశ్రీరామ్‌వాల్మీకి,రెడ్డిశేఖర్ నాయుడు, మల్లెంప్రకాష్ నాయుడు, పసుపులేటి శ్రీనివాసులు, మల్లెం ప్రకాష్ నాయుడు,షేక్ సికిందర్ బాషా,మేస్త్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు,బ్రెడ్లు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మంగళవారం రాయచోటి టౌన్ వాస్తవ్యులు షణ్ముఖ ప్రియా రెండవ పుట్టినరోజు సందర్భంగా తండ్రి అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్‌ఆర్థికసహాయంతోప్రభుత్వఏరియాఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులందరికీ పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు అనంతరం దాత అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ మాట్లాడుతూ ఈరోజు నా కుమార్తె షణ్ముఖ ప్రియా రెండవ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు నా వంతుగా పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని , అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా క్లబ్ తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్,లయన్ డా.ఖదీర్ బాషా, రాజు, హాస్పిటల్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వెబ్ డిజైన్,పైతాన్ ప్రోగ్రామింగ్ శిక్షణా కార్యక్రమం

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నాడు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "వెబ్ డిజైన్ మరియు పైతాన్ ప్రోగ్రామింగ్" అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ ఎం. ముని లావణ్య జేఎన్టీయూ పులివెందుల మాట్లాడుతూ "ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి కనీసం ఒక ప్రోగ్రామింగ్ భాషలో ప్రావీణ్యం సాధించాలి. అందులో పైతాన్ ప్రోగ్రామింగ్ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో పైతాన్ అనివార్యమైంది. అదే సమయంలో వెబ్ డిజైన్ అనేది చిన్న స్థాయి స్థాయి నుండి పెద్ద స్థాయి పరిశ్రమల వరకు వ్యాపార రంగానికి పునాది అవుతుంది. కాబట్టి ఈ రెండు నైపుణ్యాలు భవిష్యత్ కెరీర్‌ను నిర్మించడంలో విద్యార్థులకు బలమైన పునాదిగా నిలుస్తాయి" అని వివరించారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "ఇంజనీరింగ్ విద్యార్థులు పుస్తక జ్ఞానానికి మాత్రమే పరిమితం



కాకుండా, ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా పొందాలి. వెబ్ డిజైన్‌లో ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీలతో పాటు పైతాన్‌లో డిజాంగో , ఫ్లాస్క్ వంటి ఫ్రేమ్‌వర్క్‌లను నేర్చుకోవాలి. ఇవి పరిశ్రమలో డిమాండ్‌లో ఉన్న నైపుణ్యాలు. ఈ తరహా శిక్షణ విద్యార్థులకు ప్రాజెక్ట్ ఆధారిత అవగాహనను అందిస్తుంది" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. వి వెంకటరమణ మాట్లాడుతూ "టెక్నాలజీ రంగం రోజువారీగా మారిపోతున్నది. విద్యార్థులునిరంతరఅభ్యాసంతో కొత్త నైపుణ్యాలను సాధించాలి. వెబ్ డిజైన్ పైతాన్ ప్రోగ్రా మింగ్ శిక్షణద్వారావిద్యార్థులుఉద్యోగావకాశాలకే కాకుండా స్వయం ఉపాధికి కూడా దారి తీస్తారు" అని అన్నారు.కార్యక్రమాన్ని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌విభాగాధిపతి సుభహాన్, అధ్యాపకులు డాక్టర్ నరేష్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బాగా అధిపతి కరుణాకర్ మరియు అధ్యాపకులుఅధ్యాపకులుఈ శిక్షణా కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ పలు సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ"వెబ్ డిజైన్ మరియు పైతాన్ ప్రోగ్రామింగ్ శిక్షణ మాకు భవిష్యత్తులో మంచి అవకాశాలను కల్పిస్తుంది. ముఖ్యంగా ప్రాజెక్ట్ ఆధారితప్రాక్టికల్ సెషన్లు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి" అని అభిప్రాయపడ్డారు.

# ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భముగా సంస్కృత ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో వలయాకారంగా ఏర్పడి గొడుగు నీడన గ్లోబ్ ప్రదర్శించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వరద రెడ్డి మాట్లాడుతూ సూర్యుని నుండి వచ్చే ప్రమాదకరమైన అతని జీవులపై పడకుండా సంరక్షిస్తూ ఉంటుంది కనుక మనమందరం పోతో కాపాడవలసిన బాధ్యత అందరి మీద ఉన్నది ఏ కొంచెం కొరకు ప్రమాదం సంభవించిన అది భూమిపై జీవానికి ప్రమాదం వాటిల్లుతుంది కనుక ఓజోన్ పొర సంరక్షణ బాధ్యత ప్రతి మానవులపై ఉన్నది అన్నారు సోషల్ టీచర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ జీవ శ్రేయస్సు దృష్ట్యా పోతోనుపులను సంరక్షించడమే మానవుని ప్రథమ కర్తవ్యం అని అన్నాడు. ఈ కార్యక్రమంలో టీచర్ ఓబులేసు కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తపల్లి శ్రీ మాతమ్మ తల్లి గుడి విగ్రహానికి నిర్మాణానికి విరాళం



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం కొత్తపల్లి అరుంధతి వాడకు చెందిన శ్రీ మాతమ్మ తల్లి విగ్రహం, గుడి ఫిల్లర్స్ నిర్మాణానికి 50, వేలు రూపాయల తన సొంత నిధుల నుంచి స్థానిక నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సాంప్రదాయ, ఆధ్యాత్మిక విలువలను కాపాడడం, సమర్ధంగా ఎదుగుటలో సహాయం చేయడం ముఖ్యమైన కర్తవ్యం అని అవి మేము పాటిస్తామని తెలిపారు. ఈ సహాయం ద్వారా గుడి మరింత అద్భుతంగానిలుస్తుందని ఆశిస్తున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు స్థానికులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

సీఐ అనిల్ కుమార్



**కలికిరి మేజర్‌న్యూస్:** వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కలికిరి అప్గ్రేడ్ సిఐ అనిల్ కుమార్ ఆదేశించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు కలికిరి సీ ఐ అనిల్ కుమార్ కలికిరి టౌన్ మరియు మండల పరిదిలోని ఆటో డ్రైవర్ లకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణ భద్రతకే ఈ చర్యలన్నీ చేపడుతున్నామని, రోడ్డు నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు. ఎవరైనా నిబంధనలను పాటించని యెడల క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



**వీరబల్లి, మేజన్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశము బుధవారం,ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించబడునని ఎంపీడీవో జోహార్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ముఖ్య ఆహ్వానితులైన జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, మండల స్థాయిఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాత్రికేయులు అందరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం మనమందరం బాధ్యతగా నిలుద్దాం



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న ప్రపంచ ఓజోన్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఆక్సిజన్ పై అతినీలలోహిత కిరణాల చర్ల వలన ఓజోన్ పొర స్ట్రాటోస్పియర్లో ఏర్పడుతుందని, మానవుని యొక్క చర్యల వలన నేడు ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులచే ర్యాలీగా బయలుదేరి చిట్వేల్ కొత్త బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ నందు మానవహారం గా ఏర్పాటై చార్టులు, ప్లకార్డులతో ప్రజలలో అవగాహన కల్పించడానికి ఓజోన్ పరిరక్షణ నినాదాలు పలుకడం జరిగింది. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏ .శివ నారాయణ మాట్లాడుతూ, ఓజోన్ పొర వలన సూర్య నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు భూమిపై పడకుండా, సమస్త ప్రాణులను కాపాడుతుందని, మొక్కలను విరివిగా నాటడం వలన, క్లోరో క్లోరో కార్బన్లను వినియోగించడం తగ్గించడం ద్వారా రక్షించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులచే ఓజోన్ ఫార్ములా వచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది. కళావతి, సుహాసిని మరియు సునీత కుమారి మాట్లాడుతూ,

### విద్యార్థులతో భారీ ర్యాలీ

మన జీవ ప్రపంచ వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలంటే ప్రకృతి సంరక్షణ ముఖ్యమని, 'బతుకు-బతకనివ్వు' అనే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతి సంరక్షణ అన్ని దేశాల బాధ్యతగా గ్రహించాలని అన్నారు. మరో భౌతిక శాస్త్ర సీనియర్ ఉపాధ్యాయురాలు సోఫియా మాట్లాడుతూ ఓజోన్ పొర కు నష్టం జరగకుండా ప్రజలందరూ కూడా అవగాహన కలిగి ఉండాలని, తద్వారా మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,ఓజోన్ విచ్ఛిన్నత అనేది అంటార్కిటికా ప్రాంతంలో అధికంగా ఉంటుంది. అంచేత అక్కడి ఓజోన్ పొర మందం క్షీణించింది. దీనినే సామాన్యంగా ఓజోన్ రంధ్రం అని అంటారని అన్నారు. అలాగే ప్రపంచ ఓజోన్ దినోత్సవం పురస్కరించుకొనివిద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు చిత్రలేఖన,ఓజోన్ పొరపై ఉపన్యాసం వంటి పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఓజోన్ పై ఒక చిన్న డ్రామా ప్రదర్శించడం జరిగింది. ఈ పోటీలలో విజేత అయినటువంటి విద్యార్థులకు బహుమతి ప్రధానం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, లక్ష్మీ కళావతి, సుహాసిని, సోఫియా, గీతా రాణి, శ్రీకాంతి ,నాగమణి, పెంచల్ దాసు, చిన్న బాబు,రఫీ మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# కురవంక అభివృద్ధికి సర్పంచ్ పసుపులేటి చలపతి విశేష కృషి

– టిడిపి నేత వినోద్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన వార్డు మెంబర్లు – పంచాయతీ అభివృద్ధిపై చర్చకి సిద్ధమని సవాల్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కురవంక పంచాయతీ అభివృద్ధిపై చర్చకి సిద్ధమా అని టిడిపి కురవంక ఇంచార్జి పసుపులేటి వినోద్ కుమారుకి పంచాయతీ వార్డు మెంబర్లు గొంగడి కృష్ణమూర్తి, నాగరాజులు సవాల్ విసిరారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కురవంక పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. రూ. 3 కోట్ల నిధులతో పంచాయతీలో మౌళిక సదుపాయాల కల్పించడంతోపాటు బ్రిడ్జిల నిర్మాణంచేపట్టారన్నారు. అంతేకాకుండా అభివృద్ధికి సొంత నిధులతో సైతం ఆయన వెచ్చిస్తున్నారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలోని 25 పంచాయతీలలోజరగనిఅభివృద్ధినికురవంక పంచాయతీలో చేసి చూపించారని వారు కొని యాడారు. వెచ్చించే ఆయనకు నిధులు గోల్ మాల్ చేయాల్సినఅవసరం ఆయనకు లేదన్నారు. నూత నంగా బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి పారిశుధ్య కార్మికులకు రెండునెలల పాటు పెండింగులో



ఉన్న వేతనాలు విడుదల చేయాలని అడిగితే అందుకుపంచాయతీలో ఏదో జరుగు తోందని ఆరోపణలుచేయడం సమంజసం కాద న్నారు. అదేవిధంగా బీవైఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు పునీత్‌కార్మికులపక్షాననిలబడి వాస్తవాలు మాట్లాడితే అంత ఉలుకెందుకన్నారు. పసుపులేటి వినోద్ కుమార్ తండ్రి స్వర్గీయ పసుపులేటి మోహన్ కుమార్ చరిత్ర అందరికీ తెలుసు నన్నారు. ఇప్పటికైనా ఇలాంటి విమర్శలు మాని,కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని తద్వారా పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. మరోసారి కురవంక సర్పంచ్ చలపతిపై,పంచాయతీ అభివృద్ధిపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురవంక పంచాయతీ వార్డు మెంబర్లు,బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బ్రాహ్మణ ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార ప్రదానోత్సవం

– మదనపల్లి విశ్రాంత హెచ్.ఎం మునిగోటి శ్రీనివాస శర్మకు ఘనసన్మానం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ,విజయవాడ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బ్రాహ్మణ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు 2025 ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ ప్రభుత్వ సలహా దారు,రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితి భవనం నందు ఘనంగా జరిగింది. బ్రాహ్మణఉపాధ్యాయులందరినీ ఒక వేదికపైకిచేర్చి,వారినిసత్కరించడానికిఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలి ప్రయత్నంగా ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర బ్రాహ్మణ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేయాలనే సంకల్పంతో ఈ ఏడాది సత్కరించడం జరిగిందని జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. ఈ పురస్కారోత్సవ కార్యక్రమం పోతవోజుల పురుషోత్తమ శర్మ,ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో జరుగగా,ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం సంగీత విభాగం అధ్యాపకురాలు డాక్టర్ మంజుల చింతలపాటి,ముఖ్య అధితులుగా ఆచార్య జీ.ఎస్.ఆర్ కృష్ణమూర్తి,ఉప కులపతి, అధ్యా పకులు డాక్టర్ ఎస్.టీ.విష్ణువర్ధన్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి,ఓరుగంటి నవీన్,ఈచంపాటి కృష్ణమాచారి,ఇక్కుర్తి వెంకట్ లు,ఆత్మీయ అధితులుగా కౌతా సుబ్బారావు,బందా రవి,నందిరాజు పాండురంగా రావు,తుళ్ళూరు ప్రకాష్,గౌరవ అధితులుగా మంగళంపల్లి అంజి బాబు, కలిసపాటి లక్ష్మీ నారాయణ, మామిళ్ళపల్లి అయ్యప్పలు పాల్గొని సన్మాన గ్రహీతలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునిగోటి శ్రీనివాస శర్మకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అన్నమయ్య జిల్లా నుండి



ఏకైక వ్యక్తిగా అందుకున్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గురువు విలువను తెలియజేస్తూ అజ్ఞానాంధ కారాన్ని పారద్రోలి విజ్ఞాన జ్యోతిని వెలిగించిసన్మార్గాన్నిచూపిన గురువులు మహోన్నతులని,అటువంటి గురువులను స్మరించుకొని, పూజించు కోవడమే గురుశిష్య సంబందానికి ప్రతీకని మునిగోటి శ్రీనివాస శర్మ పేర్కొన్నారు.

# వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినం ఘనంగా చేసిన బిజెపి నాయకులు





**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ జన్మదినం రైల్వేకోడూరు టోల్ గేట్ సర్కిల్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్థానిక చిట్వేల్ రోడ్డు నందుగల గవర్నమెంట్ హాస్పిటల్ ( సామాజిక ఆరోగ్య కేంద్రం ) నందు భారతియ జనతాపార్టీ సీనియర్ నాయకులు మరియు మండల పధాదికారుల అధ్వర్యంలో డాక్టర్స్ దగ్గర కేక్ కటింగ్ చేసిన తర్వాత రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ కన్వీనర్ గడ్డం



చంగల్ రాజు, కిసాన్ మోర్చా హార్టికల్చర్ మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, కౌన్సిల్ మెంబర్ వాకచర్ల సుబ్బారావు, జనరల్ సెక్రటరీలు కాళప్పగారి రాము,కుప్పాల కిరణ్, కోశాధికారి నార్జాల సుమంత్,ఆయపాటి గౌరీ కుమార్, కుంబకోణం సాయి ఆచారి, అందరివాడు సుబ్బారావు, మహిళానాయకురాలుశ్రీమతికుప్పాల జ్యోతి, మహేష్, పెయ్యల సుబ్రహ్మణ్యం, మరియు కార్య కర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే టీ తాగుదాం చర్చించుకుందాం

### ఏపీజీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొం టున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.ఆర్. సూర్యనారాయణ నూతనంగా టీ తాగుతూ చర్చించుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయ ఆవరణంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగులకు రావలసినపిఆర్‌సిఅరియర్ వాటిని పట్టించుకోలేదు అలా పట్టించుకోని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 25 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా తీరుస్తారో అర్థం కావడం లేదన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారంకి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు లక్ష్మి ప్రసాద్ హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశం తోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, తాలూకా అధ్యక్షులు ఓ.సాయి కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మునియ నాయక్,రామచంద్రరెడ్డి,పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రాజా మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.




# ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేసిన కూటమి ప్రభుత్వం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక పీలేరులో ఆయన మాటాడుతూ పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ అని తెలిపారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ మానస పుత్రిక ఆరోగ్యశ్రీ పథకం అని అన్నారు. ఆరోగ్యశ్రీ పేద కుటుంబాలకు మరో పునర్జన్మలా ంటిదని అన్నారు. ఎంత పెద్ద జబ్బు చేసినా ప్రాణానికి భరోసానిచ్చి ప్రాణాలను కాపాడె పథకం ఆరోగ్యశ్రీ అని గుర్తుచేశారు. ఇంతటి మహత్తరమైన పథకాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా కూటమి ప్రభుత్వం మార్చేసిందని ఎద్దేవాచేశారు. ఏడాదిన్నరగా రూ.2500 వేల కోట్లు బకాయిలు ఆసుపత్రులకు పెండింగ్ పెట్టారంటే ఆరోగ్యశ్రీ అమలుపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమయ్యిందన్నారు. బకాయిలను పెండింగ్లో పెట్టారు అంటే పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని అన్నారు. ఆరోగ్యశ్రీని చంపి యూని



వర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం అన్నారు. పథకాన్ని ప్రైవేట్ బీమాతో ముడిపెట్టడం అంటే ప్రజారోగ్యానికి ఎసరు పెట్టడమేనని తెలిపారు. ఎన్నికల్లో చంద్రబాబు గారు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాఅన్నారు కానీ ఇప్పుడు 10 శాతానికి కుదించి రూ.2.5లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెడుతున్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకు అని అదేవిధంగా ఎవరిపై ఈ కక్ష్య ,ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు ,ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4వేల కోట్ల కేటాయింపుకి మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూ రెన్స్ కంపెనీలకు దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి అని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కింద 1.60 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లించే దాని కన్నా బీమా కంపెనీలు ఇచ్చేది ఎక్కువే అన్నారు. 2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా ఏంటి.. ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి ?దేశంలో ప్రైవేట్ బీమా అమలు చేసిన 18 రాష్ట్రాల్లో తిరిగి 16 రాష్ట్రాలు ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకున్నాయి. ప్రైవేట్ బీమా భారం తప్పా లాభం కాదని ఒప్పుకున్నాయి అని గుర్తుచేశారు. ట్రస్ట్ విధానంలో ఇంతకాలం నడిచే మన రాష్ట్రంలో ప్రైవేట్ బీమాను ప్రారంభిం చడంలో ఆంతర్యం ఏంటోచంద్రబాబుసమాధానంచెప్పాలి అని అన్నారు. వెంటనే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్‌కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపాలి అని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.2500 కోట్లను తక్షణం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. వెంటనే సమ్మెను విరమింపచేయించాలి అని అన్నారు. ఉన్నఫలంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా చర్యలు చేపట్టాలి అని అన్నారు. ప్రజారోగ్యంపై చెలగాటలుఆడొద్దని, రాజకీయాలు ఆపాదించవద్దని, ఆరోగ్య శ్రీ సేవలను విస్తరింపజేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

# రైతులకు సరసమైన ధరలు కల్పించండి

### కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని టమోటా మార్కెట్ యార్డ్‌లో మంగళవారం కమీషనర్ సునీత ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్ కుమార్ రెడ్డి వ్యాపారస్తులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలచెరువు టమోటా మార్కెట్ యార్డుకు వచ్చే టమోటాలు మంచి నాణ్యమైన సరుకు ఉన్నందున రైతుల దగ్గర నుండి మంచి రేటుకు టమోటాలను కొని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయాలని సూచించారు,అలాగే టమోటా ఎక్కువ రావడం వల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ ధరలు తక్కువ కాకుండా రైతులకు మంచి ధరలు కల్పించాలని సూచించారు. అందుకు వ్యాపారస్తులు టమోటాలు తమ ప్రదేశంలో స్థానికంగా సరుకు రావడం వల్ల టమోటా ధరలు తగ్గడం జరిగిందని వారు తెలిపారు. తమకు సాధ్యమైనంత వరకు ఎక్కువ రేటుకు కొంటామని రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరగడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ యుపి, 555 మిశ్రా, మంటూ యుపి, శంకర్ నాయక్ అంబికాపూర్, జగదీష్ దమ్ము, గోవింద్ యుపి, సనావుల్లా కోలార్ మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది సూపర్వైజర్ బాలాజీ, సునీల్, రాజు, రహీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు ఎఎస్ఐ సుబ్బరాయుడు

### రూరల్ సిఐ బి.వి.రమణ



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నందు పనిచేస్తున్న ఎఎస్ ఐ సుబ్బరాయుడు అందరివాడు అని రాజంపేట రూరల్ సిఐ బి.వి. రమణ అన్నారు. నందలూరు పోలీస్ స్టేషన్ నందు ఎఎస్ఐ పని చేస్తున్న ఆయన పదోన్నతి పొంది ఎస్ఐగా కడప ఎస్పి. కార్యాలయం నందు రిపోర్టింగ్ చేయ డం జరిందని అన్నారు. ఆయనకు వీడ్కోలు సమావేశం నందు మాట్లాడారు. సుబ్బరాయుడు సన్మాన సభలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, ప్రజలు చూస్తే సుబ్బరాయుడు పనితీరు అర్థం అవుతోందని అన్నారు. అందరినీఎంతోఆప్యాయంగాపలకరిస్తూ ఏటువంటి సమస్య అయినా , బాధ అయిన వెంటే మన మనిషి లాగా పలకరించి వారి సమస్య ను పరిశకరించగల వ్యక్తిగా పేరు తెచ్చుకొన్న వ్యతి సుబ్బరాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్‌లు,హెూంగార్డ్‌లు , మండల నాయకులు , ప్రజలు, పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సత్య కుమార్ పుట్టిన రోజు వేడుకలు

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరులోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోమంత్రి సత్య కుమార్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిథిగా బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ మరియు పోతుగుంట రమేష్ నాయుడు హాజరు కావడం జరిగింది. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద కేక్ కట్ చేసి మంత్రి కి శుభాకంక్షలు తెలియజేశారు. అనంతరం బంగ్లా వద్ద రాష్ట్ర బిజెపి నాయకుడు పోతురాజు మస్తానయ్యజ్ఞాపకార్థంగాస్తూపంఏర్పాటుచేయడంజరిగింది. ఈ కార్యక్రమం లోనందలూరు కూటమి నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఓజోన్ పొర పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

### మిట్స్ యూనివర్సిటీలో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం - అసోసియేట్ డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ పి.శివయ్య పిలుపు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అసోసియేట్ డీన్,ఆర్ అండ్ డి డాక్టర్ పి.శివయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఓజోన్ పొర పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవం సెప్టెంబర్ 16న జరుపుకుంటామని గుర్తుచేశారు. ప్రస్తుత వర్తమాన కాలంలో క్రమంగా పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఓజోన్ పొర క్రమంగా క్షీణిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనివల్ల సూర్యుని నుంచే వచ్చే అల్ట్రావయలెట్ కిరణాలు మానవ మనుగడకు హానికరమని,దానిని సంరక్షించేందుకు మనమంతా కొన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు.దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకోవాలని తెలిపారు.నేడు మనం తీసుకుంటున్న ప్రతీ నిర్ణయం ఓజోన్ పొరను దెబ్బ తీస్తోందని,భూతాపం పెరిగిన,వానలు కురవకపోయినా,అడవులు తగ్గిపోయినా,కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవేనని హెచ్చరించారు.పాలపై మీగడలా వుండే ఈ ఓజోన్ అనే వాయువు భూమిచుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉందని,ఇది భూమి నుంచీ స్ట్రాటో ఆవరణంలో 15 నుంచి 50 కిలోమీటర్ల మందంలో విస్తరించి ఉందన్నారు.సూర్యుడి నుంచీ వచ్చే అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమిపై పడనివ్వకుండా ఓజోన్ పొర అడ్డుకుంటోందని వివరించారు.దీని ఫలితంగా భగభగ మండే కిరణాలు మనపై పడకుండా ఉంటున్నాయని,ఆ పొరే గనక లేకపోతే ఆ కిరణాలు నేరుగా భూమిపై పడి మొత్తం ప్రాణకోటి చనిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న స్ప్రేలు,పొలాల్లో చల్లుతున్న ఎరువులు,క్రిమి సంహారాలు,ఫ్రిజ్‌లు,కార్లపై వేస్తున్న కలర్స్,క్లోరో ఫ్లోరో కార్బన్ల వంటి వాటి వాడకాన్ని నిలిపి వేయాలనే 1987లోనే నిర్ణయం తీసుకున్నా ఇప్పటికీ అది అమలకు నోచుకోలేదన్నారు.ఈ ఫలితంగా ఓజోన్ పొర దెబ్బతింటూనే ఉందని చెప్పారు.ప్రతి ఒక్కరు దీనిగురుంచిఅవగాహన పెంచుకోవాలని సూచిస్తూ విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు.ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి రంజిత్ భాస్కరన్,ఫస్ట్ ఇయర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్,డాక్టర్రష్మీరాయ్,విద్యార్థులు పాల్గొన్నారు.



# పుల్లంపేట మండలంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి స్వయంగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఇచ్చారు. టి.కమ్మ పల్లి గ్రామ పంచాయతీలోని కృష్ణంపల్లికి చెందినటు వంటి రావిళ్ళ శంకరయ్యకు 4,01,415 రూపాయలు, టీ కమ్మపల్లి గ్రామానికి చెందిన గుండపనేని ఇంద్రమ్మకు రూపాయల చొప్పున చెక్కు రూపంలో 40,883 రూపాయిలు, రెడ్డిపల్లి స్టేషన్ దగ్గర గోశాల సుధీర్ బాబుకు1,52,214 రూపాయిలు, గారాల మడుగు పంచాయితీ మల్లు వారిపల్లెకి చెందిన నాగిరెడ్డి సుబ్బమ్మకు 51,853 రూపాయిలు అన్నా సముద్రం పంచాయతీ కేతవాండ్లపల్లికి చెందినటువంటి కేతు నారాయణమ్మకు,41,084 రూపాయలు విలువ గల చెక్కులను వారి ఇంటి దగ్గరికి వచ్చి సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులుపంపిణీ చేశారు.అరవ శ్రీధర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీ.ఎం సహాయ నిధి ద్వారా ఇచ్చే సహాయం పేదల పాలేటి వరంగా మారిందని పేర్కొన్నారు. ముక్కావరలక్ష్మమ్మ మాట్లాడు తూ, అనారోగ్యంతో బాధపడుతూ, ఆస్పత్రిలో అధిక మొత్తాన్ని ఖర్చు చేసుకుంటూ అప్పులపాలు అవుతున్న పరిస్థితుల్లో ఇంటికి పెద్దదిక్కుగా నేనున్నాను అని సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని అమలు చేయడం తద్వారా వచ్చిన చెక్కులను మా చేతుల మీదుగా అందించే అవకాశం ఒక అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామ చంద్రయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు పోలూరు కృష్ణమ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్ద సుభాష్ రెడ్డి, కేతురజినీకాంత్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,సాయి గిరీష్ రెడ్డి,తిప్పాయిపల్లి భార్గవ్, కేశినేని నారాయణ నాయుడు,సింగం ఆదినారాయణ రెడ్డి, రామచంద్రారెడ్డి, మారోతు మల్లికార్జున,బొడగలవెంకటరమణ, ఓటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థులు ఏషియన్ టైక్వాండో ఛాంపియన్షిప్‌కు ఎంపిక

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు కేజీబీవీ పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు ఇండియాలో మొట్టమొదటి సారీ జరిగిన ఏషియన్ టైక్వాండో ఛాంపియన్షిప్ కు పలు క్యాటగిరీలలో ఎంపికై ప్రతిభ కనబరిచారు. తమ ఉనికిని చాటి చూపిన కేజీబీపీ విద్యార్థులు ఈ నెల13,14,15 తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం ఇండియా ఫాస్ట్ ఏషియన్ టైక్వాండోస్ ఛాంపియన్షిప్లో ఎంతో కృషిచేసి పట్టుదలతో సాధన చేయడం వలన ఫైట్ విభాగంలో 9 గోల్డ్ మెడల్ మరియు ఒక బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకున్నారు.అదే విధంగా ఉంచేవి భాగంలో ఎనిమిది సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన కేజీబీవీ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్న ఈశా స్పోర్ట్స్ అకాడమీ కరాటి మాస్టర్ అయిన ఎం విజయ కుమార్ అభినందనలు తెలిపారు.ముఖ్యంగా ఈ తొమ్మిది మంది విద్యార్థులలో తమ ప్రతిభ కన బరిచిన ముగ్గురు విద్యార్థులు బయట దేశానికి ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్ ఎంపిక అయ్యారని స్కూల్ పిఈటి రేష్మ మరియు కరాటే విజయకుమార్ తెలిపారు. పాఠశాలకు విచ్చేసిన జిసిడిఓ సుమతి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.




# ఓజోన్ పరిరక్షణ బాధ్యత అందరిదీ



**నందలూరు,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మండలం లోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపా ధ్యాయులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని రక్షణ అవసరం, పర్యావరణ సమతౌల్యంలో దాని పాత్రపై విద్యార్థులకు ఉపన్యాసాలు, ప్రసంగాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం పెంచడం, వృక్షారోపణ, ప్లాస్టిక్ వినియోగంతగ్గించడం వంటి అంశాల పైన ర్యాలీని నిర్వహించడం జరిగినది. విద్యార్థులు వివిధ పోస్టర్లు, నినాదాలు, వ్యాసరచన మరియు ప్రదర్శనల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.కార్యక్రమానికి బాధ్య ప్రధానోపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు శిల్పి ఆనందాచారి, బోగా వెంకటసుబ్బయ్య, గొంటుముక్కల వెంకటరమణ, మస్తాన్, గౌరీ, రమణమ్మ,జ్యోతిప్రియ,శర్వాణి,గాయత్రీదేవి,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.




# నిర్మాణంలో ఉన్న భవనం సంపులో పడి చిన్నారి మృతి

### - బి.కొత్తకోట పట్టణంలో విషాదకర సంఘటన



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పట్టణంలో మంగళవారం రాత్రి విషాదకర సంఘటన చోటుచేసుకుంది.నిర్మాణంలో ఉన్న భవనం సంపులో పడి మండల పరిషత్ స్కూల్ (పడమర)లో నాలుగవ తరగతి చదువుతున్న కళ్యాణ్ (8) అనే బాలుడు మృతి చెందాడు.బి.కొత్తకోట పి.టి.యం రోడ్డుకు చెందిన తోపుడుబండి పండ్లవ్యాపారి ఈశ్వరప్ప కుమారుడు కళ్యాణ్ తోటి స్నేహితులతో కలిసి ఆడుకోవడానికి వెళ్లాడు.అకస్మాత్తుగా సంపులో పడిపోయాడు.తోటి స్నేహితులు ఎంత వెతికినా కనబడకపోవడంతో తల్లిదండ్రులకు విషయాన్ని తెలియజేశారు. నిర్మాణంలో ఉన్న రూములో గమనించగా సంపులో విగత జీవిగా పడిఉన్న చిన్నారిని బయటకు తీసి హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.తల్లిదండ్రులు,బంధుమిత్రుల ఆర్తనాధాలతో ఆసుపత్రి ఆవరణం దద్దరిల్లింది.బాలుడు తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి వల్ల కాలేదు.ఈ ఘటనపై బి.కొత్తకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి విశాఖలో ఘనస్వాగతం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ స్వర్ణకార సంఘం కార్యదర్శి మదనపల్లికి చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం పిఆర్ఓ గుంటపల్లి ప్రసాద్,ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి బంగారు సురేష్ తదితరులు విశాఖపట్నం ఎయిర్ పోర్టులో ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో బంగారం ధరలు ఆకాశాన్ని అంటడంతో స్వర్ణాభరణ తయారీదారులు స్వర్ణకారులు పనులు లేక అనేక ఇబ్బందులుపడుతున్నారనిరాష్ట్రప్రభుత్వం స్వర్ణకారులకి అండగా నిలబడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం స్వర్ణకారులు అనేకఇబ్బందులుఎదుర్కొంటున్నారని,వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు.